www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 25 ఏప్రిల్ 2023
5
అన్నమయ్య

జిల్లా ఉర్దూ మానిటరింగ్ అధికారిగా హాషిమ్

రాయచోటి టౌన్ : జిల్లా ప్రప్రథమ ఉర్దూ పాఠశాలల మానిటరింగ్ ఆఫీసర్‌గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేతాజీ సర్కిల్, రాయచోటిలో పనిచేస్తున్న ఎస్.ఎ.ఉర్దూ పండితులు ఎస్.ఎం.డి.హాషిమ్ నియమిస్తూ డిఇఒ ఎన్.పురుషోత్తమ్ తన కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ జిల్లాలో ఉర్దూ పాఠశాలల విద్యాభివృద్ధికి కృషి చేసి ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలను బలోపేతం చేయాన్నారు. ఉర్దూ విద్య, ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాన్నారు. జిల్లాకు మంచిపేరు తేవాలిన్నారు. హాషిమ్ ఉర్దూ ఉపాధ్యాయులుగా, ప్రముఖ ఉర్దూ కవిగా, రచయితగా, రూటా రాష్ట్ర నాయకులుగా పనిచేశారు. ఆయన నియామకంపై ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎ.శివారెడ్డి, జిల్లా మైనారిటీ కన్వీనర్ బస్.ఎ.మున్వర్ బాషా, అంజద్, ప్రభాకర్, ఉర్దూ ఎఎంఒ సమీవుల్లా ఖాన్, యూటిఫ్ నాయకులు జాబీర్, రూటా నాయకులు అసద్, సిబాతుర్ రెహమాన్, సునీర్, ఇమ్మరోజ్, ఉపాధ్యాయులు ఫయాజ్ పాల్గొని అభినందనలు తెలిపారు.

వేగవంతంగా అభివృద్ధి పనులు

- దిశ కమిటీ ఛైర్మన్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని రాజంపేట ఎంపీ, దిశ కమిటీ ఛైర్మన్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి వివిధ శాఖల అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జిల్లా అభివృద్ధి సహకార, పర్యవేక్షణ కమిటీ కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలన్నారు. కరెంటు లైన్ షిఫ్టింగ్ పనులపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవేలో తప్పకుండా లైటింగ్ సదుపాయం ఉండేటట్లు చూడాలని ట్రాన్స్‌కో అధికారులకు తెలిపారు. కలెక్టర్ గిరీష మాట్లాడుతూ జిల్లాలో సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకున్న 3 వేల మంది అర్హులందరికీ వెంటనే పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చి ఇల్లు మంజూరు చేయించాలని హౌసింగ్ అధికారులకు తెలిపారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీల సంఖ్యను పెంచి వారికి సకాలంలో పేమెంటు జరిగేటట్టు చూడాలన్నారు. పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాట్లాడుతూ జిల్లాలో వైయస్సార్ జలకల పథకం చాలా పూర్‌గా ఉందని ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని డ్వామా పీడీకి సూచించారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో 16 జగనన్న హౌసింగ్ లేఅవుట్లు ఉన్నాయని ఈ లే అవుట్‌లలో విద్యుత్ కనెక్షన్‌లు వెంటనే ఇవ్వాలన్నారు. మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురైన కట్టకిందపల్లె బాధిత మహిళ కుటుంబానికి విద్యుత్ అధికారులు వెంటనే ఆర్థిక సహాయం అందజేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. నియోజకవర్గంలో చింతలకోన మారుమూల గ్రామానికి ఎంపీ లాండ్స్ కింద రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. ఎస్పీ గంగాధర్ రావు మాట్లాడుతూ రామాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో కరెంటు సదుపాయం లేకపోవడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఇక్కడ అవసరం మేరకు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. నేషనల్ హైవేలో వెలుతురు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వీటిపై దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ సత్యనారాయణ, డ్వామా పీడీ మద్దిలేటి, హౌసింగ్ పీడీ శివయ్య, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి, విద్యుత్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ దేవరాయలు అందరివాడు

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

శ్రీకృష్ణ దేవరాయలు అందరివాడని, గొప్ప పరిపాలన దక్షత కలిగిన చక్రవర్తిగా సంగీత, సాహిత్యాలను విస్తృతంగా ప్రోత్సాహించాడని భూగర్భ వనరులు, విద్యుత్, అటవీ శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మదనపల్లె బలిజ సేవా సమితి ఆధ్వర్యంలో మదనపల్లె పట్టణ నడిబొడ్డున మల్లికార్జున సర్కిల్ వద్ద శ్రీకృష్ణ దేవరాయల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు మహా చక్రవర్తి అని, అన్ని కులాల వారికి సమ న్యాయం చేశాడని తన వద్ద వున్న 8 మంది కవులు ఒక్కొక్క కులానికి చెందిన వారని వివరించారు. ఎన్నో ఏళ్ల గడచినా ఆయన ఖ్యాతి దశ, దిశల నిలిచిపోయిందన్నారు. శ్రీకృష్ణ దేవరాయలు చూపిన బాటలో నడుస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి సంక్షేమ పథకం ప్రతి ఒక్కరికీ అదేవిధంగా పాలన సాగిస్తున్నారని కొనియాడారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ బలిజ సేవా సమితి చేసే కార్యక్రమాలు ఎంతో బాగున్నాయని వాటిలో తమను కూడా భాగస్వామ్యులు చేయాలని కోరారు. మరో వెయ్యి సంవత్సరాలైన శ్రీకృష్ణ దేవరాయలు అందరి హృదయాల్లో నిలిచిపోతారని పేర్కొన్నారు. కల్యాణ మండపం నిర్మాణానికి స్థలం కోరిన వెంటనే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సభ వేదికపైనే ఆర్‌డిఒను పిలిచి కేటాయించాల్సిందిగా ఆదేశించడంపై బలిజ సేవా సమితి అధ్యక్షులు బిపిఎల్ విజయ్‌కుమార్, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నవాజ్ బాష, టిటిడి బోర్డు మెంబర్ పోకల అశోక్ కుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జింక వెంకట చలపతి ప్రసంగించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాను బలిజ సేవా సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఆరణి శ్రీనివాసులు, మున్సిపల్ ఛైర్మన్ మానోజారెడ్డి, వైస్ ఛైర్మన్ జింకా వెంకట చలపతి, బోయకొండ గంగమ్మ దేవస్థాన ఆలయ ఛైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, బలిజ సేవా సమితి ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, తోట మదనేశ్వర్, భాను ప్రకాష్, మోహన్, సూర్యనారాయణ, రాజ్‌భవన్ రాజా, శ్రీనివాసులు, వేణుగోపాల్, జంగాల శివరామ్ రాయల్, శ్రీనివాసులు, రామాంజులు, శశికాంత్, శ్రీనివాసులు, జయచంద్ర, రగు రాయల్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణ దేవాదాయల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

బాధితునితో మాట్లాడుతున్న ఎస్‌పి గంగాధర్‌రావు

పోలీస్ స్పందనకు 48 ఫిర్యాదులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి గంగాధర్‌రావు సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. మొత్తం 48 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారులతో ఎస్‌పి నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన తమ సమస్యలను స్వయంగా జిల్లా విన్నవించుకున్నారు. ఎస్‌పి వారి సమస్యలు క్షుణంగా విని, ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ జరిపి, భాదితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో విచారించి నిర్ణిత గడువులోపు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

మలేరియా నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి - రాయచోటి

మలేరియా వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా, డ్రెయినేజీ నీరు నిలువ లేకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ గిరీష అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి జిల్లా కేంద్రం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఈ నెల 25న ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని మలేరియా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి నిర్మూలన కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మలేరియా వ్యాధి నివారణ ప్రతి ఇంటి నుండి మొదలవ్వాలి అని, మలేరియా వ్యాధి ప్రబలకుండా దోమల పెరుగుదలను అరికట్టాలన్నారు. ఇంటి పరిసరాల్లోని మురికి కాలువలో చెత్తాచెదారం వేయకూడదని, మురికి నీరు ఎప్పుడూ పారేటట్లు చూడాలని, ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. మురికినీటి నిల్వలో వారానికి ఒకసారి కిరోసిన్ ఆయిల్ లేదా వాడిన ఇంజన్ ఆయిల్ ను చల్లి దోమల పుట్టుకను నివారించాలన్నారు. దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి బి.వేణుగోపాల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గిరీష

ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

వైద్య రంగానికి పెద్దపీట

- 30 పడకల ఆస్పత్రి ప్రారంభోత్సవంలో ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

పేదవారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్‌రెడ్డి రాయచోటి శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లెలో రూ.7 కోట్ల నిధులతో నిర్మాణాలు పూర్తయిన 30 పడకల ఆసుపత్రి భవనాలను సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పేదవానికి ఉచిత కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ మరింత పటిష్టం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. కళ్ళముందర అభివృద్ధి పనులు సాకారం అవుచుండడం సంతోషంగా ఉందన్నారు. వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తోందన్నారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల భవనాలును నిర్మిస్తోందని తెలిపారు. రాయలసీమలోనే తొలిగా 30 పడకల ఆసుపత్రి నిర్మాణాలను పూర్తిచేసుకుని ప్రారంభించుకోవడం హర్షదాయకమన్నారు. నాడు-నేడుతో ప్రభుత్వాసుపత్రుల రూపురేఖలు మారుతున్నాయన్నారు. త్వరలో రాయచోటి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి కూడా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జడ్‌పిటిసి రమాదేవి, మాజీ ఎంపిపి రెడ్డయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, వైస్ ఛైర్మన్ షాజహాన్, అనంతపురం గంగమ్మ దేవాలయం ఛైర్మన్ నరసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు విజయభాస్కర్, ఆసుపత్రి సూపరిండెంట్ నీలోఫర్ బేగం, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

-ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

నీట్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక శేషసాయి కల్యాణ మండపంలో నారాయణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో బుధవారం ఐఐటి-నీట్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ఎజిఎం శ్రీనివాస్, ప్రిన్సిపల్ తారకరామా నాయుడు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మదనపల్లి పట్టణ, పరిసర ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాజ్యాంగ విలువలను కాలరాస్తున్న బిజెపి

సిపిఎం-సిపిఐ రాజకీయ ప్రచార భేరిలో నాయకులు

ప్రజాశక్తి-సుండుపల్లె

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విలువలను కాలరాస్తోందని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, నరసింహులు అన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక శ్రామిక వ్యతిరేక, అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిని రాజకీయ ప్రచార భేరిలో భాగంగా మంగళవారం నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని తెలిపారు. ప్రతీ వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. మోడీ, అమిత్ షాల నాయకత్వంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ కూటమి అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండవలసిన ప్రజలనుధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తున్నదని విమర్శించారు. మరోవైపు అదానీ, అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచిపెడుతోందన్నారు. ప్రశ్నించే ప్రతీ ఒక్కరినీ నిరంకుశంగా అణచివేస్తున్నారని చెప్పారు. పేదలకు, సామాన్య ప్రజలకు అండగా ఉండడం పోయి వారిమీదే మోయలేనంత భారాలను మోపుతున్నది మోడీ ప్రభుత్వం, గ్యాస్ బండ మనకు గుదిబండ్ల అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు బిల్లులు ముట్టుకుంటేనే షాకులు కొరుతున్నాయన్నారు. పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్ ధరలు మన బతుకులను చిదిమేస్తున్నాయని తెలిపారు. నిత్యవసర ధరలు కొండెక్కాయన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తున్న అన్న మాటలు నేడు నీటి బుడగలుగా తయారైందని పేర్కొన్నారు.నిరుద్యోగుల బతుకులు అగాధంలోకి జారిపోతున్నాయని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు. ఇవ్వడం లేదనీ, పేదలకు విద్య, వైద్యం అందనంత ఖరీదైపోయి కార్పొరేట్ వ్యాపారంగా మారిపోయాయన్నారు. గ్రామీణ పేదలకు ప్రాణాధారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని సైతం మోడీ ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. మహిళలకు రక్షణ లేకపోగా దాడులు, అత్యాచారాలు పెద్దఎత్తున పెరిగాయన్నారు. దళిత, గిరిజన ప్రజలు సంక్షేమానికి, సామాజిక న్యాయానికి దూరమైపోతున్నారని పేర్కొన్నారు. కుల విద్వేషం, పెత్తందారీతనం, మనువాద శక్తుల అండతో పేట్రేగిపోతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజనేయులు, డి.వెంకట్రామయ్య, లంబాడ సంఘం జాతీయ నాయకులు మూడే శంకర్ నాయక్, సోషలిస్టు పార్టీ నాయకులు పల్లం నాగేంద్ర, నాయకులు అరుణ్, అఫ్రీద్, గనీంద్ర, నవీన్, మల్‌రెడ్డి, మల్లికార్జున నాయుడు, రాజానాయక్, ఓబులేసు, అశోక్, ఆనంద్, నాగేంద్ర, రాంబాబు, కృష్ణ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవికుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శివరామకృష్ణ దేవరా అన్నారు. ప్రచార భేరిలో భాగంగా బోయినపల్లిలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం, కందుల సుబ్బయ్య, వాసు, ప్రసాద్, మోహన్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** ఆరోగ్యశ్రీ పథకాన్ని కొనసాగించాలని సిపిఎం, సిపిఐ నాయకులు రాధాకృష్ణ, కృష్ణప్ప పేర్కొన్నారు. ప్రచారభేరిలో భాగంగా పట్టణంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు. సలీం, గంగాధర, తిరుమల, దేవా, సూరి, నవీన్, ఓబులేసు, కవిత పాల్గొన్నారు. **పుల్లంపేట :** సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో మండలంలోని దలవాయిపల్లి పంచాయతీ కేతరాజుపల్లి గ్రామంలో ప్రచార భేరి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సెల్వన్ కుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.మహేష్, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు సరోజనమ్మ, రెడ్డయ్య, చిన్న సుబ్బరాయుడు, చంద్ర, రత్నమ్మ, శంకరమ్మ, సుబ్బరాయుడు, సుధాకర్, భాస్కర్, హరి పాల్గొన్నారు.

సుండుపల్లె : ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

పుల్లంపేట : ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

అర్జీలకు తక్షణ పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచే విధంగా స్పందన అర్జీల పరిష్కారం ఉండాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని స్పందన హాల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి విజ్ఞప్తులు కలెక్టర్ స్వీకరించారు. అర్జీల స్వీకరణలో డిఆర్‌ఒ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్‌మ డైరెక్టర్ జయారాజ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా అధికారులు హాజరై ప్రజల నుంచి విన తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకొంటోందని పేర్కొన్నా. అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చేయాలని తెలిపారు. ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచే విధంగా స్పందన అర్జీల పరిష్కారం ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించి పారదర్శకంగా విచారణచేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అర్జీలు పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు. స్పందన అర్జీలు ఎట్టిపరిస్థితిలో పెండింగ్‌లో ఉండకూడదని తెలిపారు. వచ్చిన అర్జీలను వచ్చినట్లు ఏ రోజుకారోజు పరిష్కరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అర్జీలను పరిశీలిస్తున్న కలెక్టర్ గిరీష

మంత్రి పెద్దిరెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే చింతల

మైనార్టీలకు సముచిత గౌరవం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రంలో మైనార్టీలకు సముచిత గౌరవం కల్పించినట్లు భూగర్భ వనరులు, విద్యుత్, అటవీ శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మదనపల్లె పర్యటనకు వెళ్తున్న ఆయనను వాల్మీకిపురంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో కలిసి మైనారిటీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో మైనార్టీలకు ఉన్నతమైన ఉప ముఖ్య మంత్రి పదవి, శాసనమండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ పదవితోపాటు, నలుగురిని ఎమ్మెల్యేలు, మరో నలుగురిని ఎమ్మెల్సీలు చేయడంతో పాటు 12 మందికి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు, ముగ్గురికి ప్రభుత్వ సలహాదారుల పదవులు, రాష్ట్ర సమాచార హక్కు చట్టం చీఫ్ ఛైర్మన్ పదవిని ఇచ్చిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. క్షేత్రస్థాయిలోనూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మైనార్టీలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. అత్యధిక శాతం మైనార్టీలు మాట్లాడే ఉర్దూను ద్వితీయ అధికార భాషగా అమలు చేస్తున్న ఘనత దేశంలో సిఎంకే దక్కిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీలు వైసిపికి అండగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి చింతల శివానందరెడ్డి, వాల్మీకిపురం, కలికిరి మండలాల వైసిపి కన్వీనర్లు నీళ్ల భాస్కర్, చింతల రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ కేశవరెడ్డి, మైనారిటీ నాయకుడు అబ్దుల్ కలీమ్, నాయకులు వెంకటరెడ్డి, ముని భాస్కర్, రాయుడు, చికెన్ మస్తాన్, సైపుల్లా, ఉమర్ సాహెబ్, నందమూరి బాబు, సాదిక్, సత్యా, శ్యామ్ పాల్గొన్నారు.

30న ఘంటసాల శతజయంతి

రాజంపేట అర్బన్: అన్నమయ్య కళాకారుల సంఘం రాజంపేట ఆధ్వర్యంలో ఘంటసాల శతజయంతి ఉత్సవాలు ఈ నెల 30వ తేదీ గాంధీ మెమో రియల్ క్లబ్ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు, ఈ ఉత్సవాలలో ఘంటసాల అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కళాకారుల సంఘం కార్యనిర్వాహ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఘంటసాల శతజయంతి ఉత్సవాలకు జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా వెంకట మల్లిఖార్జునరెడ్డి, మున్సిపాలిటీ ఛైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, సబ్ కలెక్టర్ అహమ్మద్ ఖాన్, డిఎస్‌పి శివ భాస్కర్‌రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు.

గ్రామంలో పర్యటిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

అర్హతే ఆధారంగా పథకాలు : ఎమ్మెల్యే

రాయచోటి : జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సంబేపల్లి మండలం శెట్టిపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీలక్ష్మి, మాజీ జడ్‌పిటిసి గొర్ల ఉపేంద్రారెడ్డి, జడ్‌పిటిసి గొర్లకవిత, గొర్ల రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ వెంకట రమణ నాయక్, ఎంపిటిసి రామరాజు, లయన్ యర్రపురెడ్డి బ్రహ్మానంద రెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి , అనిరుధ్ రెడ్డి, వాయల్పాటి ఆనంద కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రజలతో మమేకమవుతూ ప్రభుత్వ పథకాలును వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ మహేశ్వరి భాయి, ఎంపిడిఒ నరసింహులు, వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్రా నాయుడు పాల్గొన్నారు.

మోడల్ ఎంసెట్‌ను జయప్రదం చేయండి

రాయచోటి టౌన్: ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి నరసింహ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఈనెల 24 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ ఎంసెట్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్‌లో చేరాలనుకున్న విద్యార్థులను ప్రభుత్వం నిర్వహించబోయే ఎంసెట్ పరీక్షకు సన్నద్ధం చేసేందుకు ప్రతి ఏడాది మోడల్ ఎంఎసెట్, నీట్ పరీక్షలు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ నిర్వహిస్తున్నామని చెప్పారు. పరీక్షలు రాయాలనుకునే విద్యార్థులు పరీక్ష రుసుం రూ.100 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ, గణేష్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

రాయచోటి టౌన్ : సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జగన్‌పాలన కొనసాగుతోందని లోక్‌సభ ప్యానెల్ స్పీకర్, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, నవాజ్‌బాష పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వైసిపి మదనపల్లె పరిశీలకులు హబీబుల్లాఖాన్ ఇచ్చిన విందులో వారు హాజరయ్యారు. నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

విజేతగా నిలిచిన జట్టుతో వెంకట శివారెడ్డి

యువత క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి-గాలివీడు

యువత క్రీడల్లో రాణించి మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని రెడ్డి సంఘం అధ్యక్షులు కసిరెడ్డి వెంకటశివారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గోరాన్ చెరువు గ్రామం, వడిశలవంకపల్లెలో గత 25 రోజులుగా వెంకటశివారెడ్డి ప్రోత్సాహంతో ఎంఆర్‌ఫ్యాషన్ హరినాథ్‌రెడ్డి, మౌలాలి, నల్లాబత్తిని శివారెడ్డి, వనిత మార్ట్ గంగాధర్‌ల ఆధ్వర్యంలో టి20 క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. లంక ప్రీమియర్ లీగ్ టి20 ఫైనల్ మ్యాచ్ 23న యంఐ వెంకీ వర్సెస్ వనితమార్ట్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో వెంకీ టీం విజయం సాధించింది. లంక ప్రీమియర్‌లీగ్‌లో విజేతగా నిలిచిన ఎంఐ వెంకీ టీంకు రూ.50వేలు మొదటి బహుమతిని, రన్నరప్‌గా నిలిచిన వనిత మార్ట్ టీంకి రూ.30వేలు, ద్వితీయ బహుమతిని ఆయన అందించారు. క్రీడా కారులకు భోజన వసతిని మండల యూత్ నాయకుడు యం.వెంకట్రామిరెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని యువకులు చెడు అలవాట్లకు బానిస కాకుండా, తప్పుదోవ పట్ట కుండా, ఉన్నత చదువులపై మక్కువ చూపాలన్నారు. త్వరలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మరిన్ని ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వృద్ధాశ్రమానికి బియ్యం అందజేత

ప్రజాశక్తి-రామాపురం

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బండపల్లె పంచాయతీలోని ప్రేమాలయం వృద్ధాశ్రమానికి గాలివీడు మండలం కోటకడపల్లికు చెందిన ముదిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన సోదరుడు నాగామునిరెడ్డి ఆర్థిక సౌజన్యంతో సోమవారం ఆరు బియ్యం బస్తాలను అందించినట్లు సంస్థ అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజ లకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు లయన్స్‌క్లబ్‌ఆఫ్‌రాయచోటి టౌన్ ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు సహాయం చేసే అవకాశం కలగడం భగవంతుడు ఇచ్చిన గొప్ప వరమని, ప్రతి ఒక్కరూ తమ వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నావంతు సహకారం అందిస్తానని దాత నాగముని రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి.హరీష్ చంద్ర, దాత కుటుంబసభ్యులు శివారెడ్డి, కుసుమ శ్రీనివాసులు, రాంబాబు, వృద్ధా శ్రమం మేనేజర్ సుబ్బయ్య, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

టిడిపి హయాంలోనే మైనార్టీల అభివృద్ధి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తెలుగుదేశం పార్టీ హయాంలోనే ముస్లిం మైనార్టీలు అన్ని విధాలా అభివృద్ధి చెందారని రాజంపేట వైసిపి నాయకులు, కార్యకర్తలు చౌకబారు మాటలు మానుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, ముస్లిం మైనార్టీ నాయకులు ధ్వజమెత్తారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈద్గా మైదానం 2014 టిడిపి హయాంలో నాటి టిడిపి ఎమ్మెల్యేగా ఉన్న మేడా మల్లిఖార్జునరెడ్డి అప్పటి సిఎం చంద్రబాబుతో సంప్రదింపులు చేసి సాధించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జున రెడ్డి తన పేరిట ముద్రించుకున్న ఆదర్శ ప్రజాపతి అన్న పుస్తకంలో కూడా ప్రస్తావించారన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో ముస్లిం మైనారిటీలకు వైసిపి ప్రభుత్వం చేసిన మేలు గురించి శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్వయానా ముఖ్యమంత్రి తల్లి విజయమ్మ విశాఖపట్నం నుంచి ఎంపీ స్థానానికి పోటీ చేసిందని, బత్యాలను స్థానికుడు కాదని అనడం హాస్యాస్పదమన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ కార్యదర్శి అబూబకర్, మైనారిటీ విభాగం పట్టణ అధ్యక్షులు మన్నూరు పీరు సాహెబ్ పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-వీరబల్లి

రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ మల్లీశ్వరి కోరారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. మహిళలు ప్రభుత్వ పథకాలైన వైఎస్ఆర్ ఆసరా, సున్నావడ్డీ, వైఎస్ఆర్ చేయూత, జగనన్నతోడు వంటి పథకాలతో జీవనోపాధిని మెరుగు పరచుకోవాలని సూచించారు. ప్రతినెల సమావేశాలు ఏర్పాటు చేసుకొని పారదర్శకంగా లావాదేవీలు జరుపుకొన్నప్పుడే సంఘాలు బలోపేతం అవుతాయన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు సంబంధిత గ్రామ సచివాలయాలలో కలవాలని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎపిఎం ఖాదర్‌వలి, సమాఖ్య అధ్యక్షురాలు జమీల, సమాఖ్య సిబ్బంది, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

'మిట్స్' విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-కురబలకోట

స్థానిక మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ మూడవ సంవత్సరము ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఐటిఐ లిమిటెడ్, బెంగళూరు ప్లాంట్ దూరవాణినగర్‌లో 15 రోజులు రాజశేఖర్‌రెడ్డి, నవీన్, నాగరాజురెడ్డి, మోహన్ రాజ్‌నాయక్, పవిత్ర, సాజీత, నివేదిత ఇంటర్న్‌షిప్‌లో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ కంపెనీలో టెలిఫోన్ డిఫెన్సె ప్రొడక్షన్స్, స్విచ్చింగ్ యాక్సిస్ ప్రొడక్ట్స్, క్వాలిటీ అసురన్సు, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, 3డి ప్రింటింగ్‌పై ఉచితంగా హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఇచ్చారని ఆయన అన్నారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ప్రిన్సిపల్

ఘనంగా జాతీయ పంచాయతీ దినోత్సవం

రాష్ట్ర స్థాయిలో వివి.కండ్రిక ఎంపికవ్వడం గర్వకారణం : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

మండలంలోని వివి కండ్రిక గ్రామ పంచాయతీ నీటి సమృద్ధి కలిగిన గ్రామ పంచాయతీగా ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని కలెక్టర్ గిరీష అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం -2023 వేడుకలను డిపిఒ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ గ్రామ పంచాయితీలలో గ్రామాల అభివృద్ధికి విశేష సేవలు అందించిన 17మంది సర్పంచులను, పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, డిపిఒ ఎం.ధనలక్ష్మిలు జ్ఞాపికతో పాటు సర్టిఫికెట్లు అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పంచాయితీల అభివృద్ధికి తమ వంతు కృషి చేసి, గ్రామ పంచాయతీల అభివృద్ధికి విశేష సేవలు అందించినందుకు వారికి అభినందనలు తెలిపారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారం కావాలంటే గ్రామాలు అభివృద్ధి చెందితేనే సాధ్యమని అన్నారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామ పంచాయితీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని, గ్రామ పంచాయితీలలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా సేవలు అందించేలా ఉండాలని కోరారు. కార్యక్రమంలో డిఎల్‌పిఒలు, ఎంపిడిఒలు, ఈపి ఆర్‌డిలు, సర్పంచులు, పంచాయితీ కార్యద ర్శులు, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న సర్పంచులు, కార్యదర్శులతో కలెక్టర్, ప్రభుత్వ విప్, జడ్‌పి చైర్మన్

పెద్దమండ్యం : స్థానిక ఎంపిడిఒ కార్యక్రమంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమ నిర్వ హించారు. కార్యక్రమంలో నాగేంద్ర ప్రసాద్, ఎపిఒ మురళి, పంచాయతీ కార్యదర్శి జగన్, జూనియర్ అసిస్టెంట్ సమీఉల్లా, కంప్యూటర్ ఆపరేటర్ గౌస్ పాల్గొన్నారు. **నందలూరు:** ఎంపిడిఒ కార్యాలయ భవనంలో ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు కరీము ల్లాఖాన్, పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొ న్నారు. **ములకలచెరువు :** మండలంలో జాతీయ పంచా యతీరాజ్ దినోత్సవం అధికారులు, ప్రజా ప్రతి నిధులు ఘనంగా జరుపుకున్నారు. కార్యదర్శులు, సర్పంచులను ఘనంగా సన్మా నించి వారికి ప్రశంసా పత్రాలు అందించారు. **నిమ్మనపల్లి :** మండల పరిధిలోని రెడ్డివారిపల్లి పంచాయితీ గ్రామ పంచాయితీ అభివృద్ధిలో 'పేదరిక నిర్మూలన-స్వయం సమృద్ధి మౌలిక సదుపా యాల కల్పన' అనే అంశంలో జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుకు ఎంపికైనట్లు సర్పంచ్ నూతనకాలవ రెడ్డమ్మ నరేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మారప్ప తెలిపారు. కలెక్టర్ గిరీష, డిపిఒ ధనలక్ష్మి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, సర్పంచ్ నూతన కాలవరెడ్డమ్మ నరేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మారప్పలను దుశ్శాలువాతో సన్మానించి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును అందిం చారు. **వీరబల్లి:** గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు కీలకపాత్ర పోషించాలని ఎంపిడిఒ మల్లీశ్వరి తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఎంఇఒ గిరి వరదయ్య, హౌసింగ్ ఎఇ వెంకటేష్, ఖాదర్‌వలీ, ఎపిఒ నాగరాజా, ఇఒపిఆర్‌డి సురేష్ బాబు, సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ కార్య దర్శులు పాల్గొన్నారు. **కలికిరి :** మండలం లోని అన్ని పంచాయతీలలో జాతీయ పంచాయతీ దినోత్సవాన్ని సర్పంచుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఒ గంగయ్య పాల్గొ న్నారు. **లక్కిరెడ్డిపల్లి :**మండలంలోని ఎంపిడిఒ సభా భవనంలో ఉత్తమ సర్పంచ్లుగా ఎంపికైన వారికి ప్రశంస పత్రాలను అందజేసి,దుశ్శాలువా సత్కరించారు కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకట రమణారెడ్డి, ఉపమండ లాధ్యక్షులు సమరసిం హారెడ్డి, నాగలక్ష్మి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. **కలకడ:** మండలంలోని కోన పంచా యితీ ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడంపై సర్పంచ్, కార్యదర్శులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. మండలంలోని కోన పంచాయితీ సర్పంచ్ రాజ గోపాల్‌రెడ్డి, కార్యదర్శి మునిరాజా మండలంలో ఉన్న అన్ని పంచాయతీల కంటే ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు కనుక్కొని వాటిని తీర్చేందుకు ఎంతగానో శ్రమించినా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. **తంబళ్లపల్లి :** ఎంపిడిఒ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌చిత్రపటాలకు పూలమాలలతో పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు చిన్‌రెడ్డి, జ్యోతి మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ చౌడేశ్వర్, సర్పంచులసంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. మండలంలోని ఎర్రసానిపల్లె సర్పంచు సుగుణమ్మను కలెక్టర్ గిరీష శాలువాతో సత్కరించి, మెమొంటో ప్రశంస పత్రాన్ని అందించారు. **పుల్లంపేట :** పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభను ఏర్పాటు చేసి ప్రజలకు పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి పెంచలయ్య, సచివాలయ సిబ్బంది, విఆర్ఒ ముజీబ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కలకడ : సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులను సన్మానిస్తున్న కలెక్టర్

నిమ్మనపల్లి : అవార్డు అందుకుంటున్న రెడ్డమ్మ నరేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మారప్ప

నీటి సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నీటి సమస్యను పరిష్కరించాలంటూ నగర పంచాయతీ పరిధిలోని జయశ్రీ కాలనీ, కరెంటు కాలనీకి చెందిన ప్రజలు అధికారులకు కోరారు. గత కొంతకాలంగా తాము నీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు స్థానిక కాలనీ వాసులు తెలిపారు. పుష్కలంగా నీళ్లు ఉన్నప్పటికీ, ఇళ్లకు వచ్చే పరిస్థితి లేదన్నారు. వర్షాలు రాక కరువు సంభవించిన సంవత్సరం 2007లో కూడా ఇంత నీటి సమస్య రాలేదన్నారు. ఇప్పుడు పుష్కలంగా నీరు ఉన్నా కూడా సరఫరా చేయలేని పరిస్థితుల్లో నగర పంచాయతీ ఒకటవ సచివాలయం అధికారులు ఉన్నారని విమర్శించారు. నీటి సమస్యతో రోజు వాటర్‌ట్యాంక్ కొనుగోలు చేయవలసిన పరిస్థితి నెలకొందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. నీరు ఎందుకు వదల్లేదని సచివాలయం సిబ్బందిని అడిగితే కుంటిసాకులు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న నీళ్లను ఇవ్వలేక,బోర్లు వేయాలంటూ చెప్పడం సరికాదని కాలనీల వాసులు ప్రశ్నిస్తున్నారు. నీటి సమస్యపై కాలనీ వాసులంతా స్పందనలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. నీటి సమస్యపై ఎక్కువ ఫిర్యా దులు ఈ ఒకటవ సచివాలయం పరిధిలోనే వస్తు న్నట్లు తెలిపారు. ఈ సమస్యపై స్పందనకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పరిష్కారం కాలే దన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

ట్యాంకర్ల ద్వారా నీటిని కొంటున్న కాలనీ వాసులు

అకాల వర్షంతో రైతులకు నష్టం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని బావికాడపల్లి, వత్తలూరు, అనంత సముద్రం రైతుభరోసా కేంద్రాల పరిధిలో అకాల వర్షాలు, గాలులు, వడగండ్ల వలన వలన దెబ్బతిన్న ఉద్యాన పంటలను పుల్లంపేట ఇన్‌ఛార్జి ఉద్యాన అధికారి జి.సురేష్ బాబు రైతుభరోసా కేంద్రాల సిబ్బంది తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక అంచన ప్రకారం మండలంలో 223 ఎకరాలలో అరటి, బొప్పాయి, 40 ఎకరాల్లో నష్టము జరిగినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో విహెచ్ఎలు, వివిఎలు, విఆర్ఒలు దెబ్బతిన్న ఉద్యాన పంటలను పరిశీలిస్తూ తుది నష్ట అంచనా నివేదిక వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. పంట దెబ్బతిన్న రైతులు రైతుభరోసా కేంద్రాలలో సంప్రదించి పంట నష్ట వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతుభరోసా కేంద్ర సిబ్బంది ఉదయ భాను, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో నష్టపోయిన అరటిని పరిశీలిస్తున్న రైతు భరోసా సిబ్బంది

'ఇఎస్ఐ'లో అరకొర వైద్యం

- నెలనెలా కార్మికుల వేతనాల్లో కోత
- రక్త పరీక్షలకు నోచని వైనం
- వేధిస్తోన్న సిబ్బంది కొరత
- అటకెక్కిన వైద్య పరికరాలు
- పట్టని అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల

ఇఎస్ఐ ఆస్పత్రిలో కార్మికులకు వైద్యం పూర్తి స్థాయిలో అందడం లేదు. ఒక వైపు మందులు, మరోవైపు సిబ్బంది కొరత వల్ల వైద్యం కోసం వెళ్లే కార్మికులకు అరకొర వైద్యం అందుతోంది. ఎర్రగుంట్ల పరిసరాల్లో ఐదు కర్మా గారాలున్నాయి. ఎర్రగుంట్ల ఇఎస్ఐ పరిధిలో దాదాపు 8800 మంది కార్మికులున్నారు. కార్మికుల జీతం నుంచి ప్రతినెలా నాలుగు శాతం ఇఎస్ఐకి జమవుతుంది. కార్మికుల జీతాల నుంచి లక్షల్లో జమ అవుతున్నా వారికి సరైన వైద్యం, సదుపాయాలు అందించడంలో ఇఎస్ఐ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారనే విమర్శలున్నాయి. ఇక్కడి ఇఎస్ఐ ఆసుపత్రిలో షుగర్, మలేరియా, టైఫాయిడ్ వంటి వైద్య పరీక్షలకు అవసరమైన పరికరాలున్నా ల్యాబ్ టెక్నీషియన్స్ లేకపోవడంతో లక్షలు విలువ గల వైద్య పరికరాలు వృధాగా ఉన్నాయి. ఇటువంటి వైద్య పరీక్షలు లేకపోవడంతో చాలామంది కార్మికులు ఆసుపత్రికి రావడమే మానేశారు. ఇక్కడ పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ మూడేళ్ల కిందట ఒక మంత్రి సిఫార్సుతో బదిలీ చేయించుకొని వెళ్లారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఏ ఒక్క ల్యాబ్ టెక్నీషియన్‌ను కూడా ఇక్కడ నియమించలేదు. కార్మికులు విధిలేక ప్రయివేట్ ల్యాబ్‌లలో రక్త, షుగర్ పరీక్షలు చేయించుకుంటున్నారు. దీంతో కార్మికులు ఇఎస్ఐకి డబ్బులు కడుతూ, ప్రయివేట్ ల్యాబ్‌లలో వేలకు వేలు ఖర్చు చేసి పరీక్షలు చేయించుకుంటూ ఆర్థికంగా చితికిపోతున్నారు. ఇఎస్ఐలో సిబ్బంది కొరత కూడా వేధిస్తోంది. ఇక్కడ ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒకరే వైద్యం అందిస్తున్నారు. ల్యాబ్ టెక్నీషియన్, అటెండర్, స్వీపర్, వాచ్మెన్, ఎంఎన్ఒలు లేకపోవడంతో అక్కడికి వచ్చిన కార్మికులకు సరైన వైద్యం అందించలేకున్నారు. ఫార్మసిస్ట్ కూడా వారానికి నాలుగు రోజులు మాత్రమే పని చేస్తున్నట్లు సమాచారం. సమస్యపై పలుమార్లు జిల్లా అధికారులను, స్థానిక ఎమ్మెల్యేని కలిసి పరిస్థితిని వివరించినా పట్టించుకోవడం లేదని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే స్వతహాగా డాక్టర్ అయి ఉండి కూడా వైద్యానికి సంబంధించిన సమస్యలపై పట్టించుకోకపోవడం ఏంటని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా ఇన్ని వేల మంది కార్మికులకు సరైన వైద్యం అందేటట్లు చర్యలు తీసుకోవాలని ఈఎస్ఐ అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను కార్మికులు, ప్రజలు కోరుతున్నారు.

షుగర్ పరీక్షకూ దిక్కులేదు

ఇఎస్ఐలో కార్మికుల జీతాల నుంచి డబ్బులు జమ చేసుకుంటున్నా కనీసం షుగర్ పరీక్షకు కూడా దిక్కులేదు. దీనివల్ల మేము ప్రయివేట్ ల్యాబ్‌లలో పరీక్షలు చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. వేతనాల్లో వైద్యం కోసం డబ్బులు తీసుకుంటున్నా మళ్లీ ప్రయివేట్‌గా పరీక్షలు చేయించుకోవాలంటే ఎలా? ఆర్థికంగా నష్టపోతున్నాం. వెంటనే ల్యాబ్ టెక్నీషియన్ ఏర్పాటు చేయాలి.

- రాజు, కార్మికుడు, ఎర్రగుంట్ల

సిబ్బంది కావాలని పలుమార్లు కోరాం

ఎర్రగుంట్ల ఇఎస్ఐలో సిబ్బంది కొరత ఉండడం వాస్తవమే. సిబ్బంది కావాలని పలుమార్లు జేడీని కోరాం.. స్థానిక ఎమ్మెల్యేను కూడా కలిసి సిబ్బంది కొరత గురించి వివరించాం.

- డాక్టర్ సూర్య ప్రకాశ్ రెడ్డి, ఇఎస్ఐ వైద్యులు, ఎర్రగుంట్ల.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జుబేర్ అహ్మద్

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

స్థానిక పట్టణానికి చెందిన కొండూరు జుబేర్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారి కుటుంబ సభ్యులు ప్రారంభించారు. సోమవారం మాసాపేటలోని కడపరోడ్డులో ప్రజలకోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎండలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ రహదారి ద్వారా చాలా గ్రామాల నుంచి ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నారని తెలిపారు. వారి దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలకు మరిన్నీ సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఖాదర్ బాషా, రహమత్ బి,అజ్మతుల్లా, కరిముల్ల, ఎస్‌వి.బాషా, మొహమ్మద్ పాల్గొన్నారు.

విస్‌డమ్ హైస్కూల్‌కు సిబిఎస్ఇ అనుమతి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

స్థానిక పట్టణ పరిధిలోని చిట్వేలి రోడ్డులో ఉన్న విస్‌డమ్ హైస్కూల్‌కు సిబిఎస్ఇ ఢిల్లీ గుర్తింపు లభించినట్లు కరస్పాండెంట్ డాక్టర్ టి.ప్రదీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబిఎస్ఇ గుర్తింపునకు సంబంధించిన పత్రాలను ఎంఇఓ పోతురాజు రామయ్యకు అందించినట్లు ఆయన తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పూర్తిగా సిబిఎస్ఇ సిలబస్‌ను అనుసరించనున్నట్లు తెలిపారు. గుర్తింపు లభించినందుకు పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారని ఆయన తెలిపారు.

విస్తృతంగా మా నమ్మకం నువ్వే జగన్..

బి.కొత్తకోట: ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు, మండల జెసిఎస్ ఇన్‌ఛార్జి రెడ్డిహరి సూచన మేరకు పట్టణంలోని మూడవ సచివాలయ పరిధిలో సోమవారం వైసిపి కన్వీనర్లు, గృహసారథులు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మెగా సర్వేలో భాగంగా ప్రజా అభిప్రాయ సేకరణ చేస్తూ వారి ఆమోదంతో ఇంటికి స్టిక్కర్స్ అతికించి, జగనన్నకి మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ పనిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మూడవ సచివాలయ కన్వీనర్లు ఎస్ఎస్ ఫయాజ్, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ మెంబర్ నక్క మహేష్, సబ్జీ, పవన్, మనీ,నరేష్ కుమార్ రెడ్డి, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

మదనపల్లె అర్బన్: ప్రపంచ కార్మిక దినోత్సవం 137వ మేడేను జిల్లా అంతటా జయప్రదం చేయాలని, మంగళవారం ఎపి జెఎసి అమరావతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపడుతున్న ఆందోళనకు ఎఐటియుసి సంపూర్ణ మద్దతు తెలతుపుతున్నామని ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాధాకృష్ణ, సాంబశివ తెలిపారు. సోమవారం మదనపల్లి స్థానిక టివి రెడ్డి ఎస్‌టియుభవన్ లో ఎఐటియుసి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ గంగాధర్, సురేష్ కుమార్, సలీం భాష పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

తంబళ్లపల్లి : మండలంలోని ఎద్దులవారిపల్లి ఎద్దులవారిపల్లె రేణుమాకులపల్లి పంచాయతీలలో మంగళవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పర్యటిస్తారని వైసిపి మండల కన్వీనర్ చౌడేశ్వర్ తెలిపారు. మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమంలో పాల్గొని గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసు కుంటారన్నారు. ప్రజా ప్రతినిధులు, మండలస్థాయి నాయకులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు హాజరుకావాలని కోరారు.

మల్లయ్య కొండకు సందర్శకుల తాడికి

తంబళ్లపల్లి: మండలంలోని మల్లయ్య కొండకు సందర్శకుల తాకిడితో సందడి వాతావరణం నెలకొంది. కొండపై ఉన్న గౌరమ్మ ఆలయంలో పూజారి శేఖర్ ప్రత్యేక అలంకరణతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. సుదూర ప్రాంతాల నుంచి వందలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు ర్చుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కేర్ మల్రెడ్డి, ధర్మకర్త సుధాకర్, దేవస్థానం తరపున సందర్శకులకు భోజన సౌకర్యాన్ని కల్పించారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

కడప అర్బన్: అంగన్వాడీ స మస్యలు పరిష్కరించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో జెసి గణేష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు బి.మనోహర్, బి.లక్ష్మిదేవి మాట్లాడుతూ కమలాపురం ప్రాజెక్టు ఎర్రగుంట్ల మండ లంలో మాలేపాడు సెంటర్‌లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్ రిటైర్డ్ అయిం దన్నారు. అదే సెంటర్లో పనిచేస్తున్న హెల్పర్‌కు టీచర్‌గా ప్రమోషన్ ఇవ్వాలని జీవో ఉన్నా ఇవ్వలేని పేర్కొన్నారు. కమలాపురం సిడిపిఒ ప్రాజెక్ట్ ఆఫీసులో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఈశ్వరయ్య ఇంకొకరికి ప్రమోషన్ ఏ రకంగా ఇచ్చారని ప్రశ్నించారు. జిల్లాలో ఇంతవరకు రిటైర్మెంట్ అయిన టీచర్ స్థానంలో ఆయాకు ప్రమోషన్ ఇచ్చేవారని, కానీ అందుకు విరుద్ధంగా సీనియర్ అసిస్టెంట్ ఈశ్వ రయ్య లాలూచీపడి మరొకరి ఇచ్చారని జెసికి ఫిర్యాదు చేశారు. ఐసిడిఎస్ పీడీని పిలిపించి విచారించి రిపోర్టు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా కడప అర్బన్ ప్రాజెక్టులో కేంద్రాల మార్పువల్ల కార్యకర్తలపై అదనపు పనిభారం పెరుగుతుందని వివరించారు. అంగన్వాడీ సమస్యలపై రిపోర్ట్ ఇవ్వమని ఐసిడిఎస్ పీడీకి జెసి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

కడప అర్బన్: విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వా లని టిడిపి నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య, బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి కోరారు. సోమవారం రాయల్ కరీముల్లా ఆధ్వర్యంలో రాష్ట్రపతికి పోస్టు కార్డులు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రత్నకు తారక రామారావు అర్హులని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

జిఒ నంబరు 38 హర్షణీయం

వేంపల్లె : పయివేటు పాఠశాలలకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపును మూడు నుంచి ఎనిమిదేళ్ల వరకు పొడిగిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జిఒ నంబరు 38 హర్షణీయమని ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షుడు బిఎస్ రమణారెడ్డి తెలిపారు. ఆ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ జిఒ నంబర్ 38 విడుదల కోసం ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి జగన్, సహకరించిన విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, విద్యా కమిషనరు సురేష్, ఎస్‌సిఇఆర్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

క్రైం కార్నర్

ఐదుగురిపై కేసు నమోదు

ప్రజాశక్తి-గాలివీడు

మహిళ ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు హెచ్ కానిస్టేబుల్ జార్జి తెలిపారు. పోలీసుల వివరాల మేరకు..మండలంలోని నూలువీడు పంచాయతీ గుర్రంవాండ్లపల్లి దళితవాడకు చెందిన బాలపోగు దీపిక తన చర్చి ముందున్న మామిడి చెట్లు, టెంకాయ చెట్లు కాల్చివేసి, ఇంటి వద్దకు నీరు రాకుండా పైపులు కూడా పగలగొట్టారని బాల పోగు రామాంజనేయులతో మరో నలుగురిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీపిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.